స్త్రీ రచన :

# ★ హరిజన పాప్మ తరువాత....

ఎ. వి. ఆదిలక్ష్మమ్మ ★

నేను సెకండరీస్కూలు టీచరుని. నేను చాల చిన్నబిడ్డగా నున్నప్పుడే నా తండ్రి చనిపోయారు. మా యమ్మ నన్ను, నా యిరువురు సోదరులను, చాల కష్టములకు లోనై పెంచి పెద్దచేసినది. మా తండ్రి సంపాదించిన ధనమేమియు లేకపోవుటచే, ఆ ఊరి ధనవంతుల సహాయముచేతను, మరి స్కూలులోని స్కాలరుషిప్పులతోను, మెల్లగ కష్టపడి చదివి, స్కూలుఫైనలు ప్యాసయినాను. ఆ తరువాత ట్రయినింగు ప్యాసయి ఆడపిల్లల బడిలో పనిచేయుచున్నాను.

నేను చిన్నప్పటినుంచి విచిత్రమైన ఆలోచనలకు లోనై యుండెడిదానను. నేను హరిజన బాలికను. నా పేరు పంకజం. చిన్న చదువు చదువుచున్నకాలమునుండియు, గాంధీగారి ఉపన్యాసములను పత్రికలలో చదివేదాన్ని. నాకు ఎంతోమంది అగ్రజాతి బాలబాలికలు సహాధ్యాయులుగా నుండెడివారు. గాంధీగారి ఉపన్యాసాలవలన మా నీచత్వము పోయినదిగదా యని, అమాయకంగా మా స్నేహితుల యింటికి వెళ్ళినపుడు, వారు యెంతో నీచముగా చూచి, అవమానపరచెడివారు. నాకు అందము, తెలివితేటలు, ధనము లేకపోవుటచే, లోకమంతయు నీచముగా చూచెడిది. మఱియు నిమ్నజాతిదానిని, వీటన్నిటిచేతను సంఘములో నాకింత గౌరవము లేకపోయెడిది. ప్రపంచములో విలువగల వస్తువులు పుండియు భవించి నాలో లోపమైనను, ఆత్మగౌరవము మటుకు నాలో మెండు. ప్రేమ, ఆత్మగౌరవము, సానుభూతి, ఆధ్యాత్మిక దృక్పథము—ఇవియే నా సొమ్ము.

కొంతకాలము గడిచింది. మా సంసారపు కష్టములు తగ్గినవి. నా సోదరులు వారి స్వయంకృషిచే వారి జీవితములను పోషించుకొనుచున్నారు. మా యమ్మ నన్ను వివాహము చేసికొమని ప్రతిదినము నిర్బంధపరచుచున్నది. పాపము! అమాయకురాలు! ప్రపంచకమును అర్థము చేసికోలేక నన్ను బాధపెట్టుచున్నది. నేను ఎట్లు పెళ్ళి చేసుకోగలను. మాది నిమ్నజాతి, మూఢులు, నిరక్షరాస్యులు, దరిద్రులచే నిండియున్నది. మరియు మూఢవిశ్వాసములచే నిండియున్నది. అట్టి కులములో నాకు భర్త ఎట్లు దొరుకును? అగ్రజాతివారు నా వంటి నీచులను వివాహమాడతారా? అట్టిది ఎన్నటికిని జరుగదు. కావున మా అమ్మ నన్ను ఎప్పుడు పెళ్ళిచేసుకోమన్నను, నవ్వి వూరకుండేదానిని

నేను సహజముగ ఒకవిధమైన విచారములో మునిగి తేలుతుండేదాన్ని. విచారమునకు కారణములు చెప్పిన అందరు నవ్వక తీరరు. చదువుకున్న కాలమునుంచి యింకను జ్ఞానము వచ్చినకాలమునుంచియు, నాతో చదువుకున్న బాలబాలికల తెలివితేటలును, సౌందర్యమును, ధనమును లోకమంతయు మెచ్చుకొనెడిది. మరి అన్నివిషయములతోను పోటీలు పెట్టేవారు, చూడండి. దురదృష్టము! భగవంతుడు అన్నిటితోను నన్ను తక్కువగా ఏల సృష్టించవలెను? ఆ పోటీలలో కూడ నేను వెనుకంజవేసేదాన్ని, మా మేష్టరులందరు మా క్లాసులోని తెలివితేటలైనవానిని మెచ్చుకొనెడివారు. చిన్నతనము నుండియు, నాలో యిన్ఫీరియారిటీ కాంప్లెక్సు వేరు నాటింది. ఆ కాంప్లెక్సుయే నాకు యెక్కువ మనస్తాపమును కలిగించేది.

నేను నా బడిపిల్లలతోను, సహాధ్యాయులతోను, తప్ప దదితరులతో సహవాసము చేసెడిదానను కాను. చిన్నపిల్లలకు నాకు వచ్చిన విద్యను నేర్పి, యింటికి వచ్చేదాన్ని. చిన్నతనమున కొంచెము సంగీతమును నేర్చుకున్నాను. సంగీతము భక్తియోగవిద్య, దేశకాలపరిస్థితులనక మానవహృదయములను సంతోషసాగరములో ముంచి తేల్చుతుంది, ఇతరులను ఆనందింపచేయకపోయి




# 2000 ఏళ్లకు ముందు..

పూర్వపువారు చందనమును పరిశుద్ధతకు పర్యాయపదముగా నిర్ణయించినారు. నేటివారు మోటారులలో "రోల్స్‌రాయిస్"ను ఉత్తమమయినదని చెప్పినట్లు, మంచివస్తువుల ప్రసంగములో చందనమును శ్రేష్ఠమయినదానినిగా ప్రశంసింతురు. చందనము, మధుర పరిమళము, చలువగుణము కలిగియుండుటవలన చందనతైలము సౌందర్యాలంకార వస్తువులలో ముఖ్యముగా ఉపయోగింపబడుచున్నది. అశోకుని కాలమున యథార్థముగా అంగీకరింపబడిన విషయము నేడుకూడ యథార్థమే'

## మైసూర్
## శాండల్ సబ్బు



"పరిశుద్ధతకు ప్రసిద్ధమైనది చందనమే"

9- J. T6

నను, నేను మటుకు నా విద్యతో ఆనందించే దాన్ని.

నా బసకు ఎదురుగ ఒకగదిలో మూర్తి యను ఒక పురుషుడు ఉండెను. అతని వయస్సు ముప్పది వత్సరములు. చక్కని ఆరోగ్యవంతుడు, బి.ఏ. పరీక్షప్యాసయి, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటులో పనిచేయుచుండెడివాడు. నా వలెనే అతడుకూడ అనేకవిధమైన విచారము నే అనుభవించుచున్నట్లు కనబడుతాడు పైకి. పురుషుడు స్వేచ్ఛా జీవనము గడుపగలడు. కాని మూర్తి అట్లుగాక తన ఆఫీసు పని ముగియగానే, హోటలులో భోజనముచేసి, యింటికివచ్చి, ప్రసిద్ధిగాంచిన మహాకవుల గ్రంథములను పఠించుచు కాలము బుచ్చుచుండెడివాడు.

ఏందుచేతనో నాకు తెలియదు కాని, నేను కనబడేసరికి మాత్రము తలవంచుకుని యింటిలోనికి పోయెడివాడు. స్త్రీల ముఖము చూస్తే పాపము వస్తుంది అనుకుడేవాడు కావలసును. చూడండి, పరిచితమైన వ్యక్తులను చూడకుండగనే వారి గొంతుక ధ్వనులను గుర్తించగలము. ఆ విధము గనే మూర్తి గొంతుకధ్వని నా హృదయతంత్రులలో నాటినది. నా మనోవ్యథ నేను చెప్పినట్లుగ నన్ను సర్వకాలముల బాధించుచునే యుండెడిది. నేను వివాహమాడుటకు నా జాతిలో తగిన పురుషులు దొరకరు. అగ్రజాతివారు నిమ్నజాతివారిని ఎన్నటికిని వివాహమాడరు. కావున పురుషలోకమునకును, నాకును సంబంధములేనట్లుగ నేను సంచరించెడిదాన్ని. జీవితానందమునకు వివాహమే ముఖ్యావసరము కాదు. మరియు ఉత్సాహపూరితమైన యితర విషయములతో కాలక్షేపము చేయుచుండెడిదాన్ని.

నేను సాధారణముగ దైవమునుగురించి తలంచెడిదానను కాను. భగవంతుని శక్తులు మానవులకు గోచరములు కావని విడిచిపెట్టెడివానను. కాని ఒకదినమున తీవ్రమైన సంఘటన తటస్థించినది. ఆ నాడు కార్తీకపౌర్ణమి. ఉదయముననే లేచి, స్నానముచేసి, భగవంతుని స్మరించితిని. ఆరోజున శుష్కోపవాసముచేసి, సాయంకాలమున దీపములు పెట్టునపుడు, పవిత్రహృదయముతో భగవంతుని సేవించుటకై, ఫలపుష్పములతో ఆలయముకడకు పోతిని. నమ్మండి. తరముల నుండి వేదాధ్యయనము చేసెడివారుకూడ ఆ రోజున నాకున్నంత పవిత్రహృదయముతో ఆల

యము ప్రవేశించియుందరు నేను ఆలయము కడకు వెళ్ళుసరికి చంద్రుడు తన చల్లని మనోరంజకములైన కాంతులను లోకమంతటను వెదజల్లుచున్నాడు. ఆహా! జాబిల్లి ఏమి స్వార్థత్యాగి! అతనిది ఎంత నిష్కామకర్మ!

నేను ఆలయము దగ్గరికి వెళ్ళునపుడు, పూజారి తలుపులు మూయుచున్నాడు. పాపము! అతడు ఆ దినమున ఉదయమునుంచియు ఆలయములోనే ఉండి, వచ్చిన డాంబిక భక్తుల బహుమతులను స్వీకరించుచున్నాడు. చీకటి పడిపోయింది. కనుక తలుపులు మూసి యింటికి పోవుటకు సిద్ధముగానున్నారు.

"పూజారిగారూ తలుపులు మూయుచున్నారా?" అని ప్రశ్నించితిని.

పూజారి: అవునమ్మా, ఫరవాలేదు. దయచేయండి! తలుపులు తెరుస్తాను.

భగవంతుని దర్శించపోవునపుడు నా కులము దాచుకుని అగ్రకులస్థురాలుగ చెప్ప యిచ్చలేకపోయినది. "పూజారిగారూ, నేను హరిజనబాలికను. నేను దేముని ఆలయములోనికి రావచ్చునా" అని ప్రశ్నించితిని.

పూజారి ఆ మాటలు వినుటతోడనే వడలు కంపించి యిట్లు పలికెను. "పాపిష్టులారా! ఇంతటి మహాదినముననే, దేముని దర్శించ వచ్చితివి?" ఇంకొకదినమున రాలేకపోతివా? ఉదయము నుంచి అగ్రజాతివారిచే సేవింపబడిన దేముడు, చివరకు నీవంటి నిమ్నజాతి స్త్రీచేత సేవింపబడనున్నాడా? ఛీ! ఛీ!" అని కసరికొట్టెను.

నాకు సాధారణముగ శాంతి, ఓర్మి చాల తక్కువ. ఆ నాడు లేని శాంతిని, ఓర్మిని అవలంబించి, యిట్లు పలికితిని: "పూజారిగారూ! నాయందు మలినము ఏదియును లేదండి! పవిత్ర దుస్తులను ధరించి, పవిత్రహృదయముతో భగవంతుని సేవించవలెనని, పవిత్రభక్తితో వచ్చితిని. నిరాశ. ఆశాభంగము కలుగజేసి నన్ను తోలివేయకండి" అని కడుదీనముగ బ్రతిమాలితిని. కాని పూజారి నా దైన్యవచనములను వినలేదు. నా శరీరము అప్పుడు ఆపాదమస్తకము కంపము నొంది, "నీచుమతి, గ్రుడ్డి, మూగదేముడు అగ్రజాతులను

మన్నించి, నిమ్నజాతి పవిత్రభక్తుల పూజింప వచ్చిన గ్రహించునా?" అని పలికి చేతనున్న ఫల పుష్పములను నేల బడవైచి సముద్రముకడకు పోతిని.

ఆ సమయమున నా మనస్సునందలి వ్యాకులత సముద్రపు అలలకలెనే తీవ్రముగ అలజడి చేయుచున్నది.

సుమారు రాత్రి ఎనిమిదిగంటలకాలము నేను ఒంటరిగ సముద్రము దకు పోయి, యిసుకతిన్నె పై కూర్చుని, ప్రపంచకవిషయములను చర్చించ మొదలిడితిని.

ఆ దినమున మూర్తి వేగిరముగ ఆఫీసునుండి వచ్చి, నేను ఫలములను పట్టుకుని యెచ్చటికో పోవడము చూచి, తన గదితలుపు తాళము వేసి, నాకు తెలియకుండ నా వెనుక వచ్చినాడు. దేవాలయముదగ్గర జరిగిన దృశ్యము చూచి, నేను సముద్రముకడకు పోయినపుడు, నేను ఒకవేళ సముద్రములో పడి, ప్రాణత్యాగము చేసుకుంటా నేమో యని భయపడి, తటస్థముగ నా వెనుకనే మెల్లగ వచ్చినాడు.

నా మనోవేదన తీవ్రరూపము దాల్చినది. కావున ప్రపంచమందలి ధ్వనులన్నియు మరచి, నా ప్రపంచమందే నేను మునిగియుంటిని. పది పదిహేను నిమిషములు గడచిన పిదప, మూర్తి నా ముందరకు వచ్చి నించున్నాడు. కాని కళ్లు మూసుకుని నా ఆలోచనలో నేను నిమగ్నమై యుంటిని. నేను అతనిని గమనించలేదు. మూర్తి చాల మెల్లగ మాట్లాడుతాడు. ఎంతో జాగ్రత్తగ వింటేనేగాని, అతని మాటలు వినబడవు. ఆ నాడు నవంబరు 3 వ తారీఖు, రాత్రి 9 గంటలకాలము బహిష్ప్రపంచకము చలితో గజగజ వడకుచున్నది. కాని నా మనోవేదనవలన నాకు చలి కనపడలేదు.

మూర్తి: ఇంత చలిలో ఎందుకు యీ నిర్మానుష్య ప్రదేశములో ఒంటరిగ కూర్చున్నారు? ఇంటికి పోదాము లేవండి. ఆ మాటలు వినుటతోడనే నా హృదయమున ఒక నూతనవికాసము అంకురించినది. కఠిన వ్యక్తులతో నిండివుండిన యీ విశాలప్రపంచమున నా యందు సానుభూతి చూపెడి వ్యక్తి వున్నాడా? లేక నేను కలగాంచుచున్నానా? యనెడి ఒక ఆలోచన తక్షణమే మనస్సున ప్రవేశించినది. కళ్లు విప్పిచూచి, ఓహో! మూర్తిగారా? "ఇచ్చటికి ఎందులకు వచ్చినారూ?" అని ప్రశ్నించితిని.

మూర్తి: ఈ దినమున నేను ఆఫీసునుండి వేగిరముగ వచ్చితిని. షికారునకు యిలాగ వచ్చి, మీరు ఒంటరిగ, యిచ్చట కూర్చుండడము చూచితిని మీకును, ఆ పూజారికిని జరిగిన వివాదమంతయూ విని, చాల విచారించితిని. మీరు విచారించకండి, లోకము కఠినచిత్తులచేతను, మూఢవిశ్వాసములతోను నిండియున్నది.

నేను: నా కొరకు మీరెందుకు విచారించుతారు? ఈ నిర్దయ ప్రపంచములో నావంటి దిక్కుమాలిన వారికి తావులేదు.

మూర్తి: మిమ్ములను చూచింది మొదలు మీ యందు ప్రేమ జనించినది. ఇన్ని దినములనుంచియు అవకాశమునకు వేచియున్నాను. నన్ను ప్రేమించరా? నేను మిమ్ములను ప్రేమించుచుండగా మీరు ఎట్లు దిక్కుమాలుతారూ? ప్రపంచమంతయు నిర్దయగా నుండవచ్చునుగాని, నా ప్రేమ ఒక్కటియే ఆ లోపమును తీర్చివేయగలదు.

నేను: మూర్తిగారూ! నేను హరిజన స్త్రీని. ప్రేమకు కావలసిన అందము, తెలివితేటలు, ధనము నా దగ్గర లేవు. "నాతో మాట్లాడిన మీ సంఘము మిమ్ములను వెలివేయును.

మూర్తి: వ్యక్తికి మనోవికాసమే ప్రాధాన్యము. ఏ జాతిలో పుట్టితే నేమి, పద్మము బురద గుంటలో ఉదయించుతుంది. కాని దానియందము, మార్దవము, సువాసన ఎచ్చటికి పోవును? "పంకజం" సార్థకనామము.

నేను: మూర్తిగారు! మీ మాటలు నాకు ఏమియు బోధపడలేదు. నా వంటి నిర్భాగ్యురాలి సహవాసము కాంఛనీయము కాదు.

మూర్తి: మీరు అట్లు అనుకోవద్దు. నేను మిమ్ములను చూచినపుడు ఒకవిధమైన సిగ్గుచే లోపలికి పోయెడివాడను. మీ స్నేహముచేసి, మిమ్ములను వివాహమాడిన, గర్హించుటకు నాకు బంధుగులు ఎవరును లేరు. నా మాట మన్నించి, నా ప్రేమను స్వీకరించి, నన్ను మీ యేకైకమిత్రునిగ గైకొనండి.

ఆ దినముననే ఒక నూతనజ్యోతి నా జీవితములో వెలువడినది. మే మిరువురము ఒకరి హృదయములోనికి యింకొకరము మిళితమైపోతిమి.